## పల్లెటూళ్లు

బుగ్గ

శివరాత్రినాడు రంగయ్యశెట్టిగారి అధ్వర్యాన సంకీర్తనవారి కార్యాలు దివ్యంగా జరిగినవి.

కొండాయపాళెం పిల్లా లేదనుసంఘం.

ఈ సంఘానికి వందాలిచ్చి, సాయపడిన దాతలకు మా వందనాలు. మద్రాసు గ్లాసువర్క్సు మునిస్వామిద్వారా రు 18-8-0 ఏ. వి. నాయుడు సన్సు రు 10 లు, వెంకయ్య 10 లు, ఇంకా కొందరు పెద్దలు రు 32-8-0 లు ఒసగిరి. —సెక్రెటరి.

బాదాపురం

నెల్లూరు జిల్లా జమీన్‌రైతు సంఘ కార్యదర్శి రా. మహానందిగారు బహిరంగ సభలో కాంగ్రెసు నాయకత్వం గాంధీగారి సిద్ధాంతాలుగురించి చెప్పారు కిసాను కాంగ్రెసులోను కాంగ్రెసులోను అందరిని సభ్యులుగా చేరవలసినదనియూ, యుద్ధం.మన కర్తవ్యాన్నిగూర్చి చెప్పారు —విలేఖరి.

బొనకొండ

యీ గ్రామంలో వున్న దేవుడికి సాలీన పోలీసు జవానొకరు, ఇంకాకొందరు ప్రజలు వ్రేలకట్టారు పోలీసుజవాను నా బండిముందు పోవాలని తక్కిన బండివారల తప్పు తాగియుండి తిట్టి తన్నినాడట. అంతట వారు సబ్‌ఇన్స్పెక్టరుగార్కి తెల్పితే, ఆయన మందలించబోతే, ఆ జవాను ఆయన్నే కుస్తికి రమ్మన్నాడట, చూస్తూవుండిన పెద్దలు వండ్లకిలించపోయారు. మద్యపాన మహోత్సవం యిలావుంది. —ఒక రైతు.

## కాళహస్తి

దేవెట్టి వెంకటస్వామి శెట్టిగారి ధర్మసత్రంలో గత 24 తేది 600 మంది పేదలకు తుష్టిగా అన్నదానం జరిగింది:— పోలంపల్లి రామయ్య,

## దర్శివార్తలు

మారేళ్ల శెట్టి మంత్రిసానికి సలాంపెట్టడం, బోరసంపాదు వర్తకులవద్ద చందాలవదలగొట్టడం, దర్శి మునగా వర్తకునికి తొడబెల్లం పెట్టడం, యిదంతా తారణ సంవత్సరంలో బుదుడు (కోమటాయన) రాజగనందువల్ల కోమట్లకు జరిగిన అన్యాయమంటారు

## ఎస్టేటుల్యాండుఆక్టులో మరొక ఇనాముల సవరణ

ఎస్టేటుల్యాండుఆక్టు 185. A (1) క్రింద (ఇనాంగ్రామాలలో కుడివరం, మేలువారం హక్కులను గూర్చి) కేసులువిచారించుటకుగాను 1942 లో స్పెషల్ ట్రిబ్యూనల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. 1944 ఆగస్టు 17 లో స్పెషల్ ట్రిబ్యూనల్‌వారు రమాయిదులకు వచ్చిన కేసులన్నిటినీ పరిష్కరించిన పిమ్మట ట్రిబ్యూనల్స్ రద్దయిపోయినాయి అప్పుడు వగైరా విషయాలలో ట్రిబ్యూనల్ తీర్పులు అమలుజరుపుటకు చట్టంలో ఏమీ అవకాశం లేకపోయింది. ఈ లోపమును సవరి ఛాల్సివుంది ఏ పార్టీయైన అర్జీపెట్టుకొనుచో ట్రిబ్యూనల్ తీర్పులను అమలుజరుపుటకై కలెక్టర్లకు అధికారమిస్తూ చట్టాన్ని సవరించుటకుగాను ఈ క్రొత్తసవరణ ఉద్దేశింపబడింది. దీనిపై యుక్తమైన ప్రజాభిప్రాయాన్ని మేనెల 7 తేదివరకు ప్రభుత్వం స్వీకరిస్తుంది.

---

మారెడ్డి రెడ్డి, తారణలో గురువు మంత్రిగావడంవల్ల స్లబ్బు మంత్రిత్వం తనకు లభ్యమైనదని కాదు మంచి పంతులంటారు. ఎట్లయితేనేం పంచాంగం వృధా పోతుందా?

స్లబ్బు దినదినప్రవర్ధమానం గావాలని వెంకటాపురంలో యేడుగొండల వాడికి వెండి తిర్లిక వేసుకుంటున్నారు: —గూడదారి.

## ఒంగోలు

పశువులసంతలోకూడా కమ్యూనిస్టులపోరా! తమ పార్టీ యాజమాన్యాన పశువులపోటీ జరపాలనిచేసిన ప్రయత్నం విఫలంకాగా, ఇతరులుచేస్తే చెడగొట్టడమేనాపని? అబద్ధ ప్రచారాలు, అవకతవకచేష్టలు అన్నీ దేశభక్తులనిచేస్తారేనా? .సంఘశ్రేయోభిలాషి,

## జిల్లా, రాష్ట్రజర్నలిస్టు మీటింగులు

నెల్లూరులో ఆంధ్రజర్నలిస్టుసంఘం కార్యవర్గం 11 తేది సాయంత్రం 2 గంటలకు, నెల్లూరు జిల్లా జర్నలిస్టు సంఘం ఆ సాయంత్రమే 6 గంటలకు ముండి విశ్వనాధం గారి యింట్లో సమావేశమగును.

---

తాలూకా కాంగ్రెస్ సమితి ఏర్పరచుకొనుటకై కాంగ్రెసువారల సభ 14 తేది సూళ్లూరు పేటలో జరుగును.

★

కావలి, ఉదయగిరితాలూకాల కాంగ్రెస్ ఎసెంబ్లీ నిర్మాణం నిమిత్తం 17 వ తేదీ సాయంత్రం కావలిలో సభ జరుగుతుందని ఒంగేరు వరదారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

---

## రాపుకమిటీ

హిందూలా సవరణ కమిటీవారు మద్రాసులో సాక్ష్యమిచ్చుటకై మన పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డిగారికి, తిక్కవరపు రమణమ్మగారికి కోరేరురెడ్డిగారు వెళ్లారు. రమణమ్మగారు మహజరు పంపారు.


**17-3-45 శనివారం**

టౌనుహాలులో రాత్రి 10-30 గం॥

టి. వి. శివకామయ్య మిత్రులు

★★ ఖిల్జీ ★★

ప్రదర్శింతురు.

శివకామయ్య :: కేసరిసోదరుడు :: చెన్నూరు.
టి. కృష్ణయ్య :: గా. రామయ్య :: ఆచారి.
శ్రీరామమూర్తి :: లక్ష్మీకాంతం :: కాంత.



మదనమంజరి మాత్రలు




ఆరోగ్యమునకు
సంతోషమునకు

మదనమంజరి ఫార్మసి,

ఏజంట్లు: ఆర్యన్ ఫార్మసీ,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.


## నెల్లూరు డి. ము. కోర్టులో

E. P No. 600/1944

O. S. No. 350/1930

వాది: యిందూరు వల్లాభిరామిరెడ్డి

ప్రతివాది: మహమ్మదు పాషాసాహెబు వగైరా

ఈ కేసు ప్రతివాదులమీద వాదిపొందిన అనుమానపు డిక్రీబంట్లో వారంటుతాములు చర్యలుజర్పుటకు నిమిత్తము దరఖాస్తు దాఖలుచేసుకొని విన్నంచుకు కోర్టువారు తే 21-3-1945 దికి వాయిదావేసి వున్నారు. యిందునుగురించి ప్రతివాదులకు ఆక్షేపణ వుండినయెడల నాటిపగలు 10 గంటలకు పైకోర్టులో తెలియజేసుకోవలయును.

ఎ. రామనాధరా,
వాది అడ్వకేటు.

---

## నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 110/44

1. నర్రయుసాకం సుబ్బరామయ్యవగైరా వాదులు.
1. గూడా వెంకట్రమణయ్యవగైరా ప్రతివాదులు.

యీకేసులో (3) వల్ల జానకమ్మ (4) మోతా సుబ్బరామయ్య (5) మొదలియారు అరిగారు (రెండు) ప్రతివాదులకు నోటీసులకుగాను 12-3-45 దికి వాయిదా వేయబడ్డది. సదరువాయిదాకు ఆక్షేపణవున్నయెడల తెల్పుకొనేది. లేనియెడల ఏకపక్షమున తీర్మానించబడును.

వి. ఆదినారాయణమూర్తి,
వాదుల ప్లీడరు.


ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము,యౌవనముకు
(అన్నిషాపులలోను)

స్టాకిస్టులు:
సి. సుబ్బారావు & సన్సు, రవి ఫార్మసి,
కె. యస్. రావు & సన్సు, శ్రీ వెంకటేశ & కో. ఆర్యన్ ఫార్మసి, నెల్లూరు.



# విడుదల! ఆంధ్రుల అభిమాన చిత్రము!

## ప్రారంభము గురువారం 15-3-45




* బెజవాడ .... మారుతీ సినిమా
* గుంటూరు .... సరస్వతీటాకీస్
* బందరు .... మినర్వాటాకీసు
* విశాఖపట్నం .... పూర్ణాథియేటర్
* కాకినాడ ... మినర్వాటాకీస్
* విజయనగరం ... పూర్ణాథియేటర్
* వరంగల్ ... విక్టరీటాకీస్

---

కన్నాంబ — కైక ✱ ✱ శేషమాంబ — మంధర
పుష్పవల్లి — సీత ✱ ✱ చంద్రిక — ఊర్మిళ
కోటిరత్నం — కౌసల్య ✱ ✱ అన్నపూర్ణ — గుహునిపత్ని
రిక్యాబి — సుమిత్ర ✱ ✱ అంజనీబాయి — వసిష్ఠ

★

అద్దంకి — దశరథుడు ★ ★ వ్రయాగ — శత్రుఘ్నుడు
సి. యస్. ఆర్. — రాముడు ★ ★ పారుపల్లి సుబ్బారావు-గుహుడు
కొచ్చెర్లకోట — లక్ష్మణుడు ★ ★ సత్యనారాయణ — వసిష్ఠుడు
బందా — భరతుడు ★ ★ ఆరణి — సుమంత్రుడు
★ రఘురామయ్య — భరద్వాజుడు ★

*Distributors for Andhra, Ceded & Nizams :*

**CHAMRIA TALKIE DISTRIBUTORS,**

MADRAS. SECUNDARABAD. BEZWADA GUNTAKAL

*For Tamilnad & Mysore: Narsu Pictures Circuit - Madras.*


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)